క్లుప్తంగా

108 శివలింగాలకు రుద్రాభిషేకం



శివలింగాలకు రుద్రాభిషేకం చేస్తున్న పురోహితులు ఉమామహేశ్వరశర్మ

కొత్తవలస: మండలంలోని తుమ్మికాపల్లి గేటు సమీపంలో ఉన్న ఓం సదనంలో వేద పురోహితులు అంపోలు ఉమామహేశ్వరశర్మ ఆధ్వర్యంలో 108 శివలింగాలకు మహాన్యాస పూర్వక రుద్రాభికిషేకం శనివారం నిర్వహించారు. ఉమామహేశ్వరశర్మ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుంచి కార్తీకమాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో రుద్రాభిషేకం నిర్వహించామని చెప్పారు.కార్తీకమాసం ముగిసే వరకు ఓం సదనంలో రోజూ ఉదయం విశేష అభిషేకా లు, హోమాలు, దీపాలంకరణ, సాయింత్రం ప్రదోషకాల అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కిరణ్‌కుమార్‌శర్మ పాల్గొన్నారు.

నీలకంఠరాజపురంలో పశువైద్యశిబిరం

వేపాడ: మండలంలోని నీలకంఠరాజపురంలో పశువైద్యాధికారి బి.సింహాచలం ఆధ్వర్యంలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో 16 పశువులకు గర్భకోశ సంబంధిత చికిత్స, 15 పశువులకు, డీ–వార్మింగ్, 5 పశువులకు సాధారణ చికిత్స అందించారు. అనంతరం పాడిరైతులకు పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా పశుపోషణపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిం,ఇ పశు ఆరోగ్యసంరక్షణ కార్డులను రైతులకు అందజేశారు.గోపాల మిత్ర బి.సింహాద్రిప్పుడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామపెద్ద వర్మరాజు

మెరకముడిదాం: మండలంలోని బిళ్లలవలస ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీ వల ఎస్.కోటలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్–17 బాస్కెట్ బాల్ పోటీల్లో విద్యార్థిని బూర లావణ్య రాణించడంతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిం ది. అలాగే ఈనెల 7వ తేదీన నెల్లిమర్ల మండలం అలుగోలు ఉన్నతపాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థా యి కబడ్డీ పోటీల్లో కన్నూరి పావని సత్తాచాటి రాష్ట్రస్థా యి పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్ల తరపున వీరు ప్రాతినిధ్యం వహిం చనున్నారు. విద్యార్థినులను హెచ్ఎం బి.సత్యనారాయణ, పీడీ వెంకటరమణ గ్రామపెద్ద టి.వర్మరాజు శనివారం అభినందించారు.

కరాటే పోటీల్లో చీపురుపల్లి విద్యార్థుల సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీనివాసనాయుడు

చీపురుపల్లి: స్థానిక శేఖర్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే పోటీల్లో సత్తాచాటారు. ఈనెల 9, 10, 11వ తేదీల్లో రాష్ట్రస్థాయి అండర్–17, 19 విభాగంలో బాలురు, బాలికలకు పార్వతీపురంలో కరాటే పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో పట్టణానికి చెందిన రామచైతన్య ద్వితీయ స్థానం, పి.బాలాదిత్య తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని చీపురుపల్లిలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు శనివారం అభినందించారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. రేవల్ల సత్తిబాబు, ట్రైనర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేవీకే ఏర్పాటుపై పునరాలోచన చేయాలి

దత్తిరాజేరు: మండలంలోని చినచామలాపల్లి వద్ద కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పునరాలోచన చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ కోరారు. పెద మానాపురం సంత వద్ద గొర్రెలు,మేకల పెంపకందారులతో కలిసి శనివారం రాస్తా రోకో చేశారు. కేవీకే ఏర్పాటుకు అధి కారులు చిన చామలాపల్లి వద్ద కొండను ఎంపిక చేశారని, అయితే ఈ కొండపై సమీప గ్రామాల గొర్రెలు, మేకల పెంపకందారులు గొర్రెలు, మేకలను మేపుతూ జీవనం సాగి స్తున్నారని అన్నారు. ఈ కొండపై కేవీకే ఏర్పాటుతో వారు జీవనాధారం కోల్పోతారని, కేవీకే ఏర్పాటు అధికారులు మరో ప్రాంతాన్ని పరిశీలించాలని కోరారు.సీపీఎం నాయకులు శ్రీనివాసనాయుడు,వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు రాకోటి రాము తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధి కొనసాగాలంటే..

మళ్లీ జగనే రావాలి



చీపురుపల్లి: కొత్తఅగ్రహారంలో ఇంటింటికీ వెళ్లి పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గజపతినగరం: ఎం.వెంకటాపురంలో మహిళకు గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు మధ్య తేడాలను వివరిస్తున్న నాయకులు



దత్తిరాజేరు: పోరలి గ్రామ సచివాలయం వద్ద పథకాల బోర్డ్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే.. మళ్లీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు అన్నారు.'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం మూడోరోజు ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకు ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ బోర్డులను ప్రదర్శించారు. సాయంత్రం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామపెద్దలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సహపంక్తి



శృంగవరపుకోట: ఎస్.కోటలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు ,తదితరులు

భోజనాలు చేసి, స్థానిక సమస్యలపై చర్చించి, పల్లెనిద్ర చేశారు. శుక్రవారం రాత్రి పల్లె నిద్ర చేసిన నాయకులు శనివారం ఉదయాన్నే గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి 'మా నమ్మకం నువ్వే జగనన్న' బుక్ లెట్లను, సంక్షేమ పథకాల బుక్‌లెట్లను ప్రజలకు అందజేశారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని నాయకులు ప్రజలను కోరారు.



కొత్తవలస: బలిఘట్టాం గ్రామంలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



వేపాడ: బొద్దాంలో నాయకులతో కలిసి అల్పాహారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



జామి: జామిలో మహిళకు పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవికుమార్

– గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట సాక్షి నెట్‌వర్క్



బొండపల్లి సచివాలయం 2 పరిధిలోని బొండపల్లిలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలును వివరిస్తున్న ఎంపిపి చలంనాయుడు పార్టీ నాయకులు



వేపాడ: బొద్దాంలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి



దత్తిరాజేరు: పోరలిలో మహిళకు మా నమ్మకం నువ్వే జగనన్న బుక్ లెట్‌ను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు

మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యం



సీసీ రోడ్డు, వీధి కాలువలను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ శిరీష

చీపురుపల్లి: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ చెప్పారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి పాతకుమ్మరివీధిలో రూ.9 లక్షల ఎంపీపీ, జెడ్పీటీసీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, వీధి కాలువలను మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణితో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, రహదారులు, కాలువలు వంటి అవసరాలకు తక్షణమే నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, ప్రభాత్, దాలయ్య, కొసిరెడ్డి రమణ, మహంతి ఉమ పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

దత్తిరాజేరు: యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోమటిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవా రం సాయంత్రం నిర్వహించిన యూటీఎఫ్ మండల శాఖ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా టి.రమేష్‌తో పాటు 8 మంది కార్యదర్శులు, 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని వారు తెలిపారు.

బీటీరోడ్ల నిర్మాణానికి భూమి పూజ



గర్భాంలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న వైఎస్సాసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి వేణుగోపాలరావు

మెరకముడిదాం: మండలంలోని గర్భాం గ్రామం నుంచి చినరవ్యాం గ్రామం వరకు, అలాగే గర్భాం గ్రామం నుంచి గర్భాం–గరివిడి ప్రధాన రహదారిని అనుసందానిస్తు తారు రోడ్ల పనులకు వైఎస్సాసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి తాడ్డి వేణుగోపాలరావు శనివారం భూమిపూజ చేశారు. ఈ రోడ్ల నిర్మాణానికి రూ.1.90 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వర్షాకాలంలో ఈ గ్రావెల్ రోడ్లలో రాకపోకలు సాగించేందుకు గర్భాం, చినరవ్యాం గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను తాడ్డి వేణుగోపాలరావు రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీచైర్మన్ మజ్జిశ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. వారు వెంటనే స్పందించి బీటీ రోడ్ల నిర్మాణానికి ని ధులు మంజూరు చేయించారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



ప్రచారం చేస్తున్న ప్రభోద సేవా సమితి సభ్యులు

గంట్యాడ: త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి, హిందూజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మండలంలోని గంట్యాడ ఎస్సీ కాలనీ, వైఎస్సార్ కాలనీ, నరవ గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీతపై శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రభోద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని అన్నారు. ఇంటి బయట దీపాలు వెలిగించడం పరామత్మ శక్తికి గుర్తన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలని అన్నారు. త్రైత సిద్ధాంతం ప్రభోద సేవాసమితి జ్ఞానవేదిక విజయనగరం కమిటీ అధ్యక్షుడు శంకర్‌రావు, సభ్యులు నాయుడు, తరుణ్, వెంకటేష్, చరణ్, భానుమతి, పుణ్యవతి, సౌజన్య, ఝాన్సీ,జయలక్ష్మి, గీతరాణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.2 లక్షలతో బోరు ఏర్పాటు



బోరుకు పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు

జామి: మండలంలోని భీమసింగి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద తాగునీటి బోరు ఏర్పాటుకు జిల్లా పరిషత్ నుంచి రూ.2లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో శుక్రవారం బోరు తవ్వకాలు చేశారు. ఆ బోరులో మోటారు ఏర్పాటుకు ఆలయ కమిటీ డైరెక్టర్ తోట మధుసూదనరావు, కమిటీ సభ్యులు శనివారం పూజలు చేశారు. మధుసూదనరావు మాట్లాడుతూ ఆలయం వద్ద భక్తుల తాగునీటి అవసరాల తీర్చేందుకు బోరు ఏర్పాటుకు సహకరించాలని కుమరాం గ్రామ పెద్దలు, ఎంపీటీసీ, సర్పంచ్ కలిసి జెడ్పీటీసీ సరయు ద్వారా జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావును కోరామని చెప్పారు. జెడ్పీ చైర్మన్ స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఆలయకమిటీ సభ్యులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ గంగరాజు

గజపతినగరం: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ సీహెచ్.గంగరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై శనివారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించే ఆటో డ్రైవర్లపై, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రయాణికులను ఎక్కించేందుకే రోడ్డు మధ్యలో, ఎక్కడపడితే అక్కడ ఆటోలను నిలపడం చేయరాదన్నారు. లైసెన్స్ లేని వారిపై, మద్యం తాగి ఆటోలు నడిపే వారిపై నిఘా పెట్టామని చెప్పారు.

ముగ్గురు వ్యక్తులపై మద్యం కేసు

శృంగవరపుకోట: అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి 31 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఈబీ సీఐ ధర్మారావు తెలిపారు. ఎస్.కోట పట్టణంలో దేవీ జంక్షన్ వద్ద అక్రమంగా ఆరు మద్యం సీసాలు కలిగి ఉన్న శిమ్మ ఆదినారాయణను, జామి మండల కేంద్రంలో కొత్తల సూర్యనారాయణ నుంచి 25 మద్యం సీసాలతో పట్టుకున్నారు. ఈదాడుల్లో సీఐ ధర్మారావు, డీటీఎఫ్ ఎస్ఐ ఎం.ఇబ్రహీం, ఎన్.రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస: లక్కవరపుకోట మండలం గనివాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఉదయగిరి శ్రీరాములును అరెస్టు చేశామని కొత్తవలస ఎస్ఈబీ ఎస్ఐ పి.నరేంద్రకుమార్ తెలిపారు. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శ్రీరాములు ఇంటిలో శనివారం దాడులు చేశామని ఎస్ఐ తెలిపారు. 6 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశామని పేర్కొన్నారు. దాడుల్లో హెచ్‌సీ.సంతోషకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



శృంగవరపుకోట: ధర్మవరం ఉన్నత పాఠశాలలో అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



చీపురుపల్లి: మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆశయ రమణ, విద్యార్థులు

చీపురుపల్లి: స్వాతంత్ర్యసమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యాదినోత్సవాన్ని స్థానిక జి.అగ్రహారంలోని ఆశయ రూరల్ లైబ్రరీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆశయయూత్ అసోసియేషన్ రెడ్డి రమణ, విద్యార్థులు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్డి రమణ మాట్లాడుతూ జాతీయ విద్యాదినోత్సవం ఆవశ్యకతను ప్రతీ విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రాథమిక విద్య చిన్నారుల హక్కు అనే నినాదాన్ని తీసుకొచ్చిన మహనీ యుడు అబుల్ కలామ్ ఆజాద్ అని అన్నారు.

అబుల్‌కలామ్ ఆజాద్‌కు నివాళులు

శృంగవరపుకోట: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ జయంతిని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ చిత్రపటానికి ఉపాధ్యాయులు రహీమ్ షేక్ లాల్, ఎస్.వి.ఎస్.ఎన్.మూర్తి, సురేంద్రనాథ్, వి.సత్యనారాయణ, వానపల్లి రమేష్, ఎల్.వి.సత్యనారాయణ, చిప్పాడ శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబుల్‌కలామ్ ఆజాద్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.

దీపావళి సంబరాలు

శృంగవరపుకోట : స్థానిక మొహంతీస్ కౌముది స్కూల్‌లో, భర్తాపురంలో డాక్టర్ వరలక్ష్మి సీబీఎస్ఈ స్కూల్‌లో శనివారం దీపావళి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు దీపావళి పండగ ఆవశ్యకతను ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులతో దీపాలు వెలి గించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కౌముది స్కూల్‌లో దీపావళి వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు



వరలక్ష్మి స్కూల్‌లో దీపావళి సంబరాలు







